శ్రీ

గౌరీపతిశతకము

గార్లంక వీర వేంకట సత్యనారాయణ.

శ్రీ

గౌరీపతి శతకము



శ్రీనాథుఁ స్థితికర్త నమ్రవినమచ్ఛేతస్కులై కొల్చు, వా
గీనాథుఁ జనముల్ తలంపరు జగన్నిర్మాతఁ; జిత్రమ్ము; ని
న్నే నాశంకరుఁ డంచునో భయముతో నుద్యన్మతిం గొల్తు; రా
నీబోంట్లకు నున్న పుట్టుగతు లేయం దైన గౌరీపతీ. 1

మ. పులితోల్ దాలిచి, పన్నగాభరణముల్ పొల్పొప్ప మైనుంచి, క
న్నులలో ఫాలమునుండి యొంధు ప్రళయాగ్నుల్ చిమ్మ, శూలమ్ము కే
వెలయన్, నీలగళమ్ముతో, జడలతో, ద్విడ్భీకరోన్మూర్తితోఁ,
చెలితో నొప్పెడు చంద్రశేఖరుని నిన్ జింతింతు గౌరీపతీ. 2

శా. ఏతన్ గొల్వను; విద్యకల్గినను దత్త్వమ్మేమి లాభించు? మా
నేతన్ గొల్వను; సంపదావళు లిడన్ నిత్యమ్మొ? సత్యమ్మొకో?
యేతల్లోకచరాచరవ్రజవినాశైకప్రదీప్తాత్తస
ర్వాతీతప్రతిభాఢ్యు, నిన్ గొలుతు ముక్త్యర్థమ్ము గౌరీపతీ. 3

శా. సామాద్యంచితయుక్తి కారణమహాసంసారఘోరాటవీ
భూమీమధ్యచరన్మనోజహరణప్రోద్యోగదుర్దాంతదు
ష్కామాద్యుత్కటభీకరారికులదుర్గర్వాపహారక్రియా
భీమం బైనభవత్త్రిశూలమున నాభీ మాన్పు గౌరీపతీ. 4

శా. ఏలా వస్త్రము కృత్తి యుండ? నగలే నేలా ఫణుల్ కల్గఁ? బూ
తేలా చంద్రుఁడు రాజిలంగ? ఖలదుర్వృత్తవ్యూహసంహారకా
భీలాస్త్రాదులు నేల శూలము కరిన్ వల్గొంద? ద్రవ్యాదులా
యేలా భూతియె మేలు గూర్ప? మతి నీకే మెత్తు గౌరీపతీ. 5

శా. వేసాల్ వేయును గాన వక్షమును నవ్విష్ణుండు పద్మాలయా
వాసంబున్ బొనరించెః జిహ్వ నిడె నవ్వాణీసతిన్ బద్మసం
వాసుం డెన్నఁగ మందుఁడౌటఁ; గరుణాపారీణ నాగౌరి నీ
రోసం బెంచి సగమ్ము మేన నిడితో రుద్రాఖ్య? గౌరీపతీ. 6

మ. నతి గౌరీరమణీమణీవిమలహృన్నాళీకపుష్పంధయా!
నతి సంసారసముద్రతారకలసన్నాదిశావ్యాపకా!
నతి సన్మౌనివితానవాంఛితమహానందప్రదా! ఈశ్వరా!
నతి శర్వా! నతి శంకరా! నతి మృడా! నంద్యశ్వ! గౌరీపతీ. 7

శా. వేదాభ్యాస మొనర్చి, శాస్త్రముల సంవీక్షించి, మంత్రమ్ములన్
వేదోక్తమ్ముగ నేర్చినన్, స్మృతులసద్రీతుల్ తగన్ గాంచినన్,
మోదం బుండదు చిత్తవృత్తి యెది నిర్మాలమ్ముగా కున్నచో
నో దేవా! యది తక్కియుండ వర మిమ్మీశ్వ! గౌరీపతీ. 8

మ. అమృతార్థమ్ము సురాసురవ్రజము క్షీరాంభోనిధిన్ ద్రచ్చుచో,
సమయాభీలసమస్తలోకదహనజ్వాలాతితీక్ష్ణానలా
భముహాలాహల ముద్భవింప, జగముల్ భద్రమ్ములై క్రాలఁ, గం
ఠమునన్ దద్విష ముంచినట్టిశితికంఠా! పాహి, గౌరీపతీ. 9

శా. కాలన్ ముక్తినవానిభక్తిఁ గనఁ జాలన్ నీవు గాకన్యు తే
లీలన్ నేస్తురు సర్వముం దెలియునో ప్రేమాంబుధీ! త్వత్కథా
జాలాకర్ణనముఖ్యమార్గముల నశ్రాంతమ్ము నిన్నెన్న నా
కీలోకమ్మునయందు శక్తి నిడుమా యీశాన! గౌరీపతీ. 10

శా. సారమ్మన్నటు తోఁచుదుస్సహమహాసంతాపదుర్దాంతదు
ర్వారక్రూరదురంతసంసృతి కిలన్ బాల్పసి, చిత్తమ్మ న
న్నారా! జన్మపరంపరన్ గలఁచు మాయం జొన్పి; యుష్మత్పదాం
భోరుద్యుగ్మముఁ జేర్పుమా కరుణ శంభూ! ఈశ! గౌరీపతీ. 11

మ. గగనమ్మందున సంచరించుచును, వీఁకన్ సూర్యు నర్థించి, తా
జగతీమోదముఁ గూర్చు వెన్నెలలచే జాబిల్లి యుం చాతనిన్
సిగలోఁ దాల్చితి; దోషవర్తనుఁడు వాసిం గాంచఁగా నాయె; నా;
సుగుణంబున్ గ్రహియింప, దుర్గుణముపైఁ జూ పేల? గౌరీపతీ. 12

మ. నిను సేవించుచు, నీస్వరూపమును ధ్యానింపంగ, నీకంఠసీ
మను రాజిల్లుకపాలమాలఁ గనుచో, మర్త్యాళికిన్ మృత్యుభీ
తిని బోఁగొట్టదె యెట్టివారలును ధాత్రిన్ బుట్టుటల్ గిట్టఁగా
నని బోధించుచు ? ప్రేమమూర్తివి గదయ్యా నీవు! గౌరీపతీ. 13

శా. క్రూరమ్ముల్ విషపూరముల్ భయదముల్ ఘోరాకృతుల్ ప్రాణసం
హారోద్యోగము లైనసర్పములు నీహారా లలంకారముల్
జౌరా! యెంతటిదుష్టబుద్ధులును దా మత్యంతసద్బుద్ధు లై
పోరే శిష్టులపట్ల, నిర్వైరికిఁ గాన్ మోదమ్ము? గౌరీపతీ. 14

శా. నీరుల్ నిప్పుఁ బరస్పరాహితములౌ; నీయందు నారెంటినిన్
జేరందీసిన నిర్గుణుండవు కదా; చిన్మోదసన్మూర్తి! యా
ధారమ్మై తగు, నంతకమ్మె నగు, నీధాత్రిన్ సజీవాళి కా
నీరుల్ నిప్పును; నీవు నట్లె కద మౌనిస్తుత్య! గౌరీపతీ. 15

మ. ప్రళయాకారముతో హాలాహల మటుల్ పాథోనిధిన్ బుట్టి, యు
జ్జ్వలమై, దుస్సహమౌచు, దుర్భరమునై, సంత్రాసమున్ గూర్పఁగా,
సలలోకప్రజరక్షణార్థ మొకనీవై నిల్పవే దాని నీ
గళసీమన్? భువిలో మహాత్ము లిటులే కాదయ్య! గౌరీపతీ. 16

మ. అకటా! సంస్కృతి మున్గి, వాంఛితసుగమ్యస్థానమున్ జేర నే
రక, యాశత్రులచేతఁ జిక్కి, పయిఁ గర్తవ్యమ్మె నూహింపలే
క, కడున్ ఖేదముపాలు కావలసె; నుగ్రా! శూలపాణీ! హరా!
వికలస్వాంతుఁడఁ; జిత్తశాంతి నిడుమా విశ్వేశ! గౌరీపతీ. 17

మ. కరుణన్ బ్రోవుము పాపకర్ముని నమస్కారమ్మె ఫాలాక్ష! భీ
కరమచ్ఛత్రులఁ బాఱఁదోలుము నమస్కారమ్మె శూలాయుధా!
శరణంటిన్, మృతిభీతిఁ బాపుము నమస్కారమ్ము మృత్యుంజయా!
క్షరమున్ గానిముదమ్ముఁ గూర్పుము నమస్కారమ్మె గౌరీపతీ. 18

మ. నిను నాహ్వానము చేసి, పూజ లిడ నెంతే నాత్మ వాంఛింతు, నై
నను జిత్తమ్మును నిల్ప నేరనికతానన్, నాకుఁ దద్భాగ్య మ
బ్బని దౌటన్, దపియించుచుందు శతథా పల్మాఱు; లేనాఁడు నీ
యనుకంపన్ గన నర్హుఁడౌదునొ గదయ్యా, యీశ! గౌరీపతీ. 19

మ. నిను నేకాగ్రత నొప్పు చిత్తమున ధ్యానింపంగ లేనట్టియ
ల్పుని న న్నిప్పుడు సాకుచుందువు కదా పూర్ణానురాగమ్ముతో
డను బోషించెదు రక్షకుండ వయి, నీడన్ బోక, తోడౌచు; నీ
కు నమస్కారము లందు; మే ల్దలఁచి కైకో నయ్యా! గౌరీపతీ. 20

శా. అన్నమ్మున్ దినుచోఁ, దదర్థము ధనం బార్జించుచో, మోదసం
పన్నుం డయ్యెదు నాశతోఁ గడఁగుచోఁ, బన్నుండుచో, నైన వే
ళ న్నానావిధకార్యముల్ సలుపఁ గాలం బుండి, లేమం డెదున్
నిన్నున్ లోఁ దలపోయఁ దుచ్ఛమతికిన్ సిగ్గేది గౌరీపతీ. 21

శా. నీ వున్నా విల; బిడ్డలందు నొకఁడన్; నీదే యగున్ భార మా
జీవమ్మున్ నను బెంపఁ బ్రోవ ననుచున్ జిత్తమ్మునన్ నమ్మి, నిన్
సేవింపంగను బుద్ధి నిల్చ నెప్పుడో చింతింపఁగా నేర, నీ
యావైపుల్ పెడ త్రోవఁ బో నుఱికి; ప్రేమాంభోధి! గౌరీపతీ. 22

మ. కలలో నైనఁ బ్రశుద్ధి గల్గుజనుఁ డొక్కం డౌఁ బవిత్రుం డటం
చిలఁ జెప్పంగ, భవత్ప్రార్థ్యుఁడు నతండే యౌను; జాగ్రత్స్థితిన్
దలఁపన్ రాని తలంపులన్ దలఁచునీనన్ బోలుపాపాత్ముఁ డె
ట్టులు నిన్ డాయఁగలండొ యాపథ మొకండున్ లేదె? గౌరీపతీ 23

శా. ఆనందం బని మంటి నాడు నెడ గాయం బైకడున్ బాధచేఁ
దా నేడ్వంగను బిడ్డ, వే యరిగి, యెత్తం దీసి లాలించుచున్
మేనన్ వాత్తియు బాధఁ దీర్పఁ గడఁగన్ బ్రేమమ్మునన్ దల్లి కెం
తేనిన్ గూర్చిననీ వుపేక్షఁ గన నేర్తే నన్ను? గౌరీపతీ. 24

మ. ఇల మే మెంతటిపాపవర్తులము గానీ యెన్నఁడేఁ దప్తచి
త్తులు కాకుందురె యంచుఁ, బ్రేముమునె యెందుఁ మాపయిన్
గ్రుమ్మరించులసత్త్రాణి కాగ్రగుణ్యు నిను నీశుఁ మేమునర్థింపఁగాఁ
గలమే? చేతులు మోడ్చి మ్రొక్కెద; మిదే కైకొమ్ము గౌరీపతీ! 25

మ. నతి యవ్యాజకృపావిరాజితమనోనవ్యాంబుజశ్రీయుతా!
నతి లోకప్రజనిత్యరక్షణకళానందస్ఫురత్తాండవా!
నతి మృత్యుంజయ! నీలకంఠ! నతి జ్ఞానాఖ్యా! హరా! యీశ్వరా!
నతి శంభూ! నతి శంకరా! నతి భవా! నందప్రశ్వ! గౌరీపతీ, 26

శా. ఆనందమ్మయి యిప్పు, డింకొకక్షణమ్మందార్తి యౌ;నొక్కఁడెం
తో సర్వంగ నొకందు, కందులకె యెంతో కుందు నింకొక్కరుం,
డానందుఁ గని దుఃఖియౌ నొకఁ, డొకం డానందముం జెందు;నీ
యానంద మ్మన నేమి? దుఃఖ మెది? యథ్యాతెల్పు, గౌరీపతీ27

తనధర్మమ్మె నొనర్చి, ప్రాప్తఫలతృప్తస్వాంతుఁడై, తావకే
చ్ఛను బాటింపఁగ నేర్చుమానవుఁడు శశ్వత్సౌఖ్యముఁ గాంచుఁ దీ
రనికోర్కుల్ గలధర్మదూరుఁడు విచారగ్రస్తుఁ డౌ; నిస్సి స
మ్మిన, మోదమ్మగు; నమ్ము నెమ్మనము నెమ్మిన్ గూర్పు, గౌరీపతీ. 28

మ. జను లన్యోన్య మొనర్చునాయుపకృతుల్ స్వార్థప్రధానమ్ములై
తనరుఁ బేరులపర్థకమ్మనలెఁ; జింతాకంత మేల్ మాకు కో
రని దే చేయుట కల్గునా, యతఁడు గర్వ మ్మొందు; మా కేమ్ములు కో
రని దే మేల్లిడుచుండియుఁ గనపు గర్వమ్మింత; గౌరీపతీ. 29

మ. జనుఁ డేసత్కృతికిం గడంగిన, జనుస్సార్థక్య మౌరీతి, దా
నిని నీసేవకె, నీకృపం గనుటకే, నీమెప్పునుం గొంటకే,
యని, లో నమ్మి, గడంగినన్, సఫల మేలా కాక యక్కార్యముం
డును విశ్వేశ్వర! భక్తపాలనకళాపూర్ణుం డీవు; గౌరీపతీ. 30

శా. ఏకాలమ్మునఁ గాని, యెయ్యెడను గానీ, యేస్థితిన్ గాని, నే
నేకార్యమ్ము నొనర్పఁ బూనినను, నీకే దాని నర్పింపఁగా
నాకార్యమ్మును భక్తితో, భయముతో, నాసక్తితో, శ్రద్ధతో,
సాకల్యమ్ముగఁ జేయుబుద్ధి నిడుమా, సర్వజ్ఞ! గౌరీపతీ. 31

శా. మార్కండేయుఁడు నీదుసేవకుఁడు సంప్రాప్తమ్ముకాఁగాల; మ
య్యర్కాపత్యకరాళపాశవిగతప్రాణార్తుఁడై, మన్కృపైఁ
గోర్కైన్, నిన్ బిగిఁ గౌఁగిలింప, యమునిన్ గోపించి, మృత్యుంజయా!
మార్కండేయుఁ జిరాయుఁ జేసితివి ప్రేమస్ఫూర్తి; గౌరీపతీ. 32

మ. తనుచిత్తమ్ముల నిన్నుఁ జేర్చుమనుభక్తవ్రాతముల్ పూర్వజ
న్మములందుం బొనరించి యుండినయఘస్తోమోగ్రౌఘముల్ పిండి కాఁ
గ, మహాతాండవకేళిఁ గూర్మి జలుపంగా నైనమోదంపుసౌ
ఖ్యములో మున్గుమహానటా! శరణు; ప్రాపై, ప్రోవు; గౌరీపతీ.

మ. నినుఁ బూజించుచు, నిన్నె నమ్మినమతిన్ నీపైని సంసారపుం
బెనుభారమ్మును మోపుభక్తు లెపు డేవేన్ భోగభాగ్యమ్ములం
దను వాంఛించిన, వేగ వారికి సమస్తైశ్వర్యముల్ గూర్చుదీ
క్షను నెల్లన్ గలజోగి వైతివి గదా, సర్వజ్ఞ! గౌరీపతీ. 34

శా. మాయన్ జొక్కి, సుఖమ్ము దుఃఖ మనుచున్ మానాభిమానమ్ములన్
బాయన్ వర్తిలి, నిత్యదుఃఖమునకున్ బాలౌటకంటెన్ మహో
పాయం బెయ్యదియో యనశ్వరసుఖప్రాప్తిన్ గనన్ మర్త్యుఁడో
మాయాతీతనిటాలనేత్ర! వినిపింపన్ రాదె? గౌరీపతీ. 35

మ. పొడుచున్ శూలము, కాటు వేసెడిని బాముల్, ఫాలనేత్ర మనన్
బొడిగాఁ గాల్చును, గంగ త్రోసికొని పోవున్, (నిన్ను నెవ్వేళ)గొ
ల్చెడు నీదాసుని నంటియుండు నఘరాశిబ్రహ్మరక్షస్సు; నో
యుడురాట్ఛేకర! నిన్నుఁ గొల్వఁ గన, నేలో భీతి? గౌరీపతీ. 36

శా. నీలో నున్నవి యీసమస్తభువనానీకవ్రజమ్మెల్ల, నీ
వాలోకమ్ములయందుఁ బ్రత్యణువునన్ వ్యాపించి యున్నా, వటం
చీలోకుల్ వచియింతు; రట్లె యగుచో, నే నెట్లు వర్తింప నా
నో లేశం బయినన్ గృపన్ దెలుపవే, యో దేవ! గౌరీపతీ. 37

మ. అకటా! దీక్ష వహింతు నొక్కపుడు గార్యమ్మొండు సేయంగఁ, గా
ని, కడున్ బుద్ధిని మాలి మానెదను దానిన్ రెండు మూన్నాళ్లకే
యిఁక, నే నున్నప్రయోజన మ్మెదియొ? నే నేరీతి నీదర్శన
మ్మొకనాఁ డైనను గందునో తెలుపు శంభూ! శర్వ! గౌరీపతీ. 38

మ. నను బాపమ్ములనుండి పాపఁ గదవే నక్షత్రరాట్ఛేఖరా!
నను సత్కార్యములందుఁ జొన్పఁ గద వన్నా, యర్ధనారీశ్వరా!
నను విఘ్నమ్ములు పొందనీక కను నానా దేవసంసేవితా!
నను నీదాసునిఁ జేసికొమ్ము, భవబంధధ్వంస! గౌరీపతీ. 39

మ. జరిగెన్ వత్సర మింకొకండనిన, నీశా! మేను స్తంభించు ద
గ్గఱగన్ వచ్చెడి నింక నొక్కఁడుగు వేగన్ వైచి కాలాంతభీ
కరరూపమ్మున మృత్యుమాత యనుశంకన్ గాదు, కాదయ్య; నీ
చరణాంభోజము లాశ్రయించితిని; త్రాసం బేల? గౌరీపతీ. 40

మ. జరిగెన్ వత్సర మింకొకం డనిన, నీశా! మేను స్తంభించు; వ
త్సరమాద్యంతముఁ దాయముల్ దినఁగఁ జేతన్ బెట్టి, లాలించి ప్రే
మరసం బుట్టిపడంగ నీవు నను నోమన్, నీడ నై యుండ, సో
మరి నై నాపని చేయ లేనయితిఁ జుమ్మా; సిగ్గు; గౌరీపతీ. 41

మ. జరిగెన్ వత్సర మింకొకం డనిన, నీశా! మేను స్తంభించు, వ
త్సరముల్ పెక్కులు నూచు చుండఁగ నె వ్యర్థమ్మయ్యెఁ గర్తవ్యమా
చరణం బెట్టనిమందుఁ డే నగుట, నేహకుల్ పయిన్ జెప్పి నీ
దరికిన్ జేరుదుఁ జూడు మింక నొకయుద్ధం బంచు? గౌరీపతీ. 42

మ. జరిగెన్ వత్సర మింకొకం డనిన, నీశా! మేను స్తంభించు, దు
స్తరదుర్వారదురంతదుష్పదురాశాప్రాసంపారసా
గరవీచుల్ కలఁగుంచు వెట్టనను, మున్నుల్ వేయుమన్ దేలుచున్
పొరిదిన్ గాలము పుచ్చు చేస యని పై చూపేది గౌరీపతీ. 43

మ. జరుగన్ బోయెడివత్సరమ్మయినఁ బశ్చాత్తాపచిత్తమ్ముతో
నురువిశ్వాసముతో సునిశ్చలతతో, నుత్సాహసందీక్షతో
స్థిరసంకల్పముతోఁ గడంగెదను నీచిత్తమ్ము చేయంగ, నీ
చరణస్థానము మ్రొక్కి ముద్దిడ ననుజ్ఞన్ జేయు? గౌరీపతీ. 44

మ. చదువుల్ నేరిచి, పాండితిన్ బడసి, శాస్త్రజ్ఞాన మార్జించి, సం
పదలన్ మున్గుచుఁ దేలుచున్, జగతి శశ్వత్కీర్తితోఁ దేజరి
ల్లుద మన్నాసలు కొండలంత లెయి తీరున్ దోల్తవ్వన్నాలె రా
నిది, నీదివ్యకటాక్షవీక్షణము లే నే లేక? గౌరీపతీ. 45

శా. స్తోత్రమ్ముల్ పఠియించుచున్ బలుకుచుందున్ నీవు దీపింతు వీ
ధాత్రిన్ బ్రత్యణువందు నం; చయిన భేదమ్మెంతో పాటింతు నా
శత్రుల్ వీరలు వీరు మిత్రులని, యజ్ఞానాంధతన్; జూపు మే
దోత్రోవన్ భువి మాయ మాయఁగఁ; ద్రినేత్రుం డీవు, గౌరీపతీ.

మ. గతియించెన్ గద యేండు లేబదయి; దింకన్ జీవ మీ దేహసం
గతి నెన్నాళులదన్కనుండునో యెఱుంగం జాల; నే నేమి చే
సితినో సార్థకజన్మ మౌట కనుచున్ జింతింపఁగా, వెఱ్ఱిఁబు
చ్చితి వ్యర్థమ్ముగ నింత కాల మను పెన్సి గ్గౌను; గౌరీపతీ! 47

శా. విద్యాభ్యాసమునాఁడు బెంగ; యటుపై వృత్త్యర్థమై బెంగ; పై
నుద్యోగార్థము బెంగ; యాశ్రితుల నెట్లో పెంపఁగా బెంగ; పై
యుద్యోగస్థుల మెప్పు బెంగ; ప్రథతో నొప్పారఁగా బెంగ; యి
ట్లాద్యంతమ్మును బెంగలై కడచె నయ్యా యేండ్లు; గౌరీపతీ. 48

శా. దేహమ్మిది యనిత్య; మైనను దనాప్తిన్ గాక మోహార్థ మా
స్నాహాల్ సాగవు; మేను నిల్పుటకునై యుండన్ వలెన్ శ్రద్ధ; సం
దేహింపన్ బని లేదు; కాని, తలఁపన్ నిన్నింతయున్ మేనివ్యా
మోహమ్మందునఁ జిక్కి, స్రుక్కి, జని వమ్మున్ జేసి; గౌరీపతీ. 49

మ. దినమున్ నిన్ను నిమేషమేని మదిఁ జింతింపంగ వాంఛింతు; నై
నను నా చంచలచిత్త మన్యవిషయాంతర్మగ్నమై, విస్మరిం
చును నిన్ గూర్చిచి; కాని, నీవు శుభ మస్తోకమ్ముగా గూర్తువ
జ్ఞాన కీపాపికి; జ్ఞానబోధ యెప్డు డౌనో నాకు? గౌరీపతీ. 50

మ. అల కాంతాకనకాధికారములపై వ్యామోహమై, పుట్టునా
శలు భగ్నములు కాఁగఁ; గ్రోధమున, ద్వేషగ్రస్తబుద్ధిన్ దురా
హాలకుం జొక్కి, యహంకృతిన్ మెలఁగి, కార్యాకార్యవిజ్ఞానమున్
దూలఁగన్, గ్రుంగుచునుంటిఁ గ్రింది కేఁగి; కైదోడిమ్ము గౌరీపతీ. 51

శా. కూడున్ గోరను మేనిఁ బోషఁ దొలిభిక్షూ! కాలకూటాశనా!
వేడన్ గుడ్డలకై, దిగంబర! నినున్ వేధింపఁగాఁ బోను మేల్
మేడల్ మిద్దెలకై, హిమాద్రినిలయా! మేల్గాంచునీ నెప్పుడున్
దోడై యుంట యెఱింగి, యెట్లు చరియింతున్ జెల్వు; గౌరీపతీ. 52

మ. జనచిత్తాపహసుందరాంగనల ప్రాంచద్రూపలావణ్యముల్
గనుచో, నిన్నటఁ జూడ నీయక, వృథాకాంక్షల్ రవుల్ కొల్పి యుం
ధునిగాఁ జేసి; మదీయచిత్తము ననున్ దుఃఖమ్ముపాల్సేయుచుం
డును; కాంతాకృతియందు నిన్ గనెదుమందున్ జెల్వు; గౌరీపతీ.

శా. ఏ కార్యమ్ము లొనర్పఁ బుట్టెదరొ యీపృథ్వీజనుల్, వాని నా
యా కాలమ్ములఁ జేయఁ గల్గియును, నేలా స్వాధికారమ్ము పెం
పౌ కాంతన్ గుపథమ్ము ద్రొక్కెదరు మర్త్యవ్రాతముల్; నేర్వరో
నీ కాసేవకు భారమంతయు భువిన్ నీదంచు, గౌరీపతీ. 54

శా. ఏతజ్జన్మకృతాతిపాపచయవహ్నిజ్వాలలన్ గ్రాగుచున్
భీతిన్ జెందుదుఁ బూర్వజన్మములలో నేఁ జేసి యున్నట్టి భా
వాతీతాఘచయమ్ముఁ, దత్ఫలము లై పైవచ్చునాపుట్టువుల్
చేతోవీథిఁ దలంచి; ధైర్య మిడుమా శ్రీకంఠ! గౌరీపతీ. 55

శా. నాకర్మమ్ములపాపపుణ్యఫలముల్ నా వే యగున్; గష్ట మా
నో, కళ్యాణమొ, పొంద నౌ; నయిన నేనో దుఃఖముల్ చేకుఱన్
జీకాకై యిలఁ గ్రుంగి; సౌఖ్యమగుడున్ జేకొట్టి యుప్పొంగుదున్;
నా కేనాఁడు సమత్వబుద్ధి పొడమున, సర్వజ్ఞ ? గౌరీపతీ. 56

శా. ప్రారబ్ధంపువ్యథావ్రజ మ్మనుభవింపన్ దుస్సహం బౌచు, నీ
పై రానుండిన వెన్నిపుట్టువులలో, సంప్రాప్తించుదుఃఖమ్ము లే
యేరూపమ్ముల నౌనొ, సంచితఫలం బే మున్నదో యంచు వి
స్తారాందోళనఁ గ్రుళ్ళుదున్; దెలుపు కర్తవ్యమ్ము; గౌరీపతీ. 57

శా. నీపై నిశ్చలభక్తి చూపుచు, సదా నీనామసంకీర్తనల్
నీపూజల్ పచరించు, ఎల్లెడను నిన్నే చూచి, నిస్సంగుఁడై
వ్యాపారమ్ము లొనర్చు చేయుతఁడు నీపై భార ముంచున్ దదీ
యాపన్నుం గరుణింతువంచు నిను డాయన్ జూతు; గౌరీపతీ. 58

మ. నిజమే నే డాయఁగ వాంఛ గాని, యెటులన్ నే సాహసింపంగలాఁ
డను ? మత్పూర్వకృతాఘశైలచయ మడ్డం బౌను రాకుండ; నా
మనమున్ మిక్కిలిచంచలం బగుట నీమార్గమ్ము పో నీదు; పా
పిని, నజ్ఞానిని; దిక్కు చూపుము, హాహా! విశ్వేశ ! గౌరీపతీ.59

మ. జననీగర్భమునందు బ్రాణపుటవస్థన్ గన్న క్లేశం బెఱుం
గను, నూహింపఁగ లేను; డింభకదశన్ గన్నంత యూహింపనే
ర్తును; సంసారము నీదులాడుటలయందున్ గల్గుద్వంద్వమ్ములె
ల్లను బ్రత్యక్షము; లింకఁ బుట్టుటన నొల్లన్ భీతి; గౌరీపతీ. 60

శా. ఒల్లన్ బుట్టువులన్న, నన్ విడుచు నొక్కోయువ్వి? యవ్వానిము
ళ్లన్ ద్రెంచిననాఁడు గాని; సుఖ మౌనే యద్ది, కామాదులన్
గల్లోలం బయి చిత్తమున్న యపు డజ్ఞానమ్మునన్ మున్గి? భా
స్వల్లాలాటికనేత్ర? నాకెటు లగున్ స్థైర్యమ్ము? గౌరీపతీ. 61

శా. ఆలుంబిడ్డలతోడిసంసృతియె సౌఖ్యమ్మిచ్చు, దుఃఖమ్మిడున్;
మేలున్ జేసెడుఁ, గీడుఁగూర్చెడు; నొగిన్ మిన్నంటఁగా నెత్తెడున్
నేలన్ గూలఁగఁద్రొబ్బు; నట్లగుట దేనిం జేసి నిందింపఁగాఁ
బోలున్ సంసృతిఁ గాలిసంకె లనుచున్ మోక్షార్థి? గౌరీపతీ. 62

మ. సిరియున్ సంపద గల్గి యీప్సితములున్ సిద్ధించినన్, లేక, దు
ర్భరదుఃఖవ్రజ మావరించినను, నీపై భక్తి దీపింప నీ
చరణాంభోరుహభవ్యసంస్మరణ సంసక్తాత్ముఁడై యుంట కా
దరు వౌసంసృతి యేముముక్షువున కాతంకంబు?గౌరీపతీ. 63

శా. జోహా రుజ్జ్వలవీతిహోత్రనయనా! జోహారు గంగాధరా!
జోహా రస్థిలలంతికాంచితగళా! జోహారు గ్లౌశేఖరా!
జోహార్ లోకకదంబనాశనకరా! జోహారు మృత్యుంజయా!
జోహార్ కోమలపుష్పమార్గణహరా! జోహారు గౌరీపతీ. 64

మ. మృతులై రెండఱో, లెక్క లే; దనుదిన మ్మాక్రందించుచున్నా రింటన్
మృతులన్; దప్పదు ప్రాణిసంఘములకున్ మరణం బెన్నాఁడొ; యెవ్వారలున్ బ్ర
తికిరా, గిట్టక యుట్టిఁ గట్టుకొని యుట్టే యూఁగ; తొల్లిటచే
మృతి యున్నన్ భయ మేలొకో మృత్యుతికిన్ హృద్వ్యథ? గౌరీపతీ 65

మానవుఁడై పుట్టినదానికిన్ ఫలము తాన్ జ్ఞానమ్ము నార్జించి దు
స్తరకర్మత్రయబంధముల్ తొలఁగునో జన్ జీవయాత్రన్ నిరం
తరదీక్షన్ జరుపం గడంగు; టది కాదా లక్ష్య, మవ్వానికిన్
మరణం బన్నను భీతియే యగును, భీమా! ఈశ! గౌరీపతీ. 66

మ. ఒకయింటన్ వసియించుచుండి యొక [యొండొకింటన్] బ్రవేశింపఁడో?
యొక గ్రామమ్మున నుండి యుండరుగఁ బోఁడో? యున్న దేశమ్ము కా
కొక దేశమ్మున నుండఁడో? యటులె కాదో యున్న లోకమ్మునుం
డొకలోకమ్మును జేరుటైన మృతి? యేలో భీతి? గౌరీపతీ. 67

శా. రాగద్వేషము లంకురమ్ము లగుచున్ బోనీక కామమ్ము లే
వో గాఢమ్ముగఁ గట్టివైచినను, సంప్రాప్య ప్రజాపీడనో
ద్యోగోపార్జితపాప మెచ్చినను, బీతున్ గొల్ప నోఁ జావు; లే
దా, గగ్గోలుపడంగ నేల నరుఁ డత్యంతమ్ము? గౌరీపతీ. 68

శా. చేతోజాతుఁడు నీపయిన్ బువ్వులు వర్షింపంగ, నీ వాతనిన్
జేతఃక్రోధపుఁగంటిమంటలను భస్మీభూతునిన్ జేసి, యొం
డాతం; డక్కట! వాలు నవ్వఁగ, ముదంబై యర్ధనారీశ్వరా!
ప్రీతిన్ మోహము నొసంగి; తర్థ మెదో? శూలీ! స్థాణు! గౌరీపతీ. 69

శా. చేయఁ దప్పనిస్వీయధర్మముల నేఁ జేయంగ లే దెన్నఁడో;
చేయన్ రానివి యెన్నొ చేసితి; గతించెన్ గా దశాబ్దంబు; లీ
నాయాత్రానుభవమ్ము సంస్మృతియె నానాభావసంకీర్ణ మౌ
నాయుల్లమ్మున ముండ్లకంప యగు, నన్నా! పాహి! గౌరీపతీ. 70

మ. అతిమానస్థున్ నిను నల్లునిన్ దలఁపఁ డాహ్వానింప దక్షప్రజా
పతి; పుట్టిల్లని యేఁగి యాదరణలోపం బొంట మేన్ వాసె నీ
సతి దాక్షాయణి; యంతఁ గ్రోధదహనజ్వాలాజగద్భీకరా
కృతి ధ్వంసించితి దక్షయజ్ఞ; మది నీకే చెల్లు; గౌరీపతీ. 71

మ. నను ముద్దాడిననాఁటిబంధుగులు ప్రాణా లొక్కటై యే మెలం
గినయామిత్రులు, విద్య నేర్పినగురుల్, క్రీడాసఖుల్, మేళ్లు గూ
ర్చినపెద్దల్, కనరారు పెక్కు రిపు దుర్వార్ లేక; యాజన్మమున్
గననాసన్ మఱతున్, కృతఘ్నుఁడను; నన్ గాపాడు; గౌరీపతీ.

శా. స్వాతంత్ర్యమ్మును భారతావనికి సంపాదించి, ఖండాంతర
ఖ్యాతిన్ గాంచియు శాంతమూర్తి యనఁగా సానందుఁడై గాంధి తాఁ
జేతమ్మున్ దనువున్ నిజాసువులు నీసేవార్థ మర్పించె; నీ
చేఁతల్ ప్రాజ్ఞులమేలుబంతులు గదా, శ్రీకంఠ! గౌరీపతీ. 73

శా. భార్యన్ బిడ్డలఁ బెంపఁగా ధనము సంపాదించు పేరాసమైఁ
గార్యమ్ముల్ తలపెట్టి, సాగక, క్షుధాక్రాంతాంతరంగుండునై
ధైర్యమ్మేది, సుఖమ్ము లేక, పగచేతన్ బొక్కుచుండన్ మన
స్థైర్యమ్ముండునొకో కుటుంబికి నినున్ ధ్యానింప? గౌరీపతీ. 74

శా. సంసారమ్మున నీఁదులాడుచు నె యుష్మద్భవ్యపాదాబ్జముల్
సంసేవించుచుఁ, జిత్తశుద్ధి గని, యాశాపాశబంధమ్ము వి
ధ్వంసంబై, విహితక్రియాపరతతోఁ, ధ్యాన్నామసంకీర్తనా
సంసక్తాత్మత నొడ్డు చేరు టెటులో సాధ్యమ్మొ? గౌరీపతీ. 75

మ. ఎటులో పుట్టితి; మంచిచెడ్డ లెవియో యెన్నన్ బ్రాప్తించె నిం
తటిదన్కన్; జెడు గిడ్డబాధ పడి, మోదం బింతయుం గాన నెం
తటి మేల్గల్గినఁ గారణంబ గును జింతాక్రాంతచిత్తమ్మె; యె
ప్పటికో మేలును గీడు లేక మనుభావప్రాప్తి? గౌరీపతీ. 76

మ. మనుజుల్ బంధితుఁ జేయుపాశ మగుకర్మశ్రేణికిన్ దోహదం
బును గల్పింతురు స్వీయలాభభరితాత్మల్ భార్యయున్ బిడ్డలున్
నిను డాయన్ జనుదారి కడ్డమయి, యింతేన్ దోడురాకుండ; నా
మనమున్ దుర్బల; మెట్లు గట్టిపడునో? మూరారి! గౌరీపతీ. 77

శా. తలఁపుల్ పూతములౌచుఁ, బల్కులును సద్ధర్మమ్ము పాటింప నా
తలఁపుల్ పల్కులు నెట్టులట్టులనె చేఁతల్ చెన్నుమీఱంగ, నే
మెలఁగన్ జేసెడుబుద్ధి, శక్తి నిడు భూమిన్; నీదుప్రేమామృత
మ్ము లలిన్ గ్రోలఁగ నర్హుఁడౌదును, నినున్ బూజింతు; గౌరీపతీ.

శా. నాకున్ దల్లివి తండ్రివిన్ గురుఁడవున్ నాఱేఁడవున్ నీవ; నీ
వే కాకన్యులు దిక్కు కారు, భువిఁ గాసి యొందుచోఁ గాని, య
స్తోకప్రేమము నాపయిన్ బఱపుచున్ దోడౌచు నన్నోముఁగా;
నీ కాత్మార్పణచేసి శాంతి గనెదన్ నీచెంత; గౌరీపతీ. 79

మ. తినఁగాఁ బట్టెడుకూడు పొట్టకిడి యార్తిన్ దీర్చువా రెవ్వరో
యని మూన్నాళ్ళుగఁ బస్తుపడ్డతఁడు దైన్యస్వాంతుఁడై కుయ్యిడన్
గని, పోపొమ్మని, తల్పు మూసి, కసరంగాఁ బోవుసంసారి కో
రిన కోర్కుల్ ఫలియింప నిన్ను మఱి ప్రార్థింపండో? గౌరీపతీ. 80

శా. భిక్షాం దేహి యటంచు వాకిటను క్షుత్పీడార్తుఁ డార్వన్ దయా
దాక్షిణ్యమ్ములు లేక పొమ్మనుచుఁ, దద్దన్ షడ్రసోపేతముల్
భక్షింపన్ బతిమాలుచుండ్రు సకలైశ్వర్యాఢ్యు వద్దన్ననున్;
దాక్షిణ్యమ్మె దరిద్రదేవతలకున్ దవ్వేమొ? గౌరీపతీ. 81

మ. తను యాచించిన పేద కీయక, సమస్తమ్మున్న యైశ్వర్యవం
తునకున్ సొమ్ములు చిమ్ములుబ్ధమతి యెట్టుల్ నీకు వ్యక్తమ్మొ; లీ
వును గోటీశ్వరపక్షపాతి వని యే పూజింతురో నిన్ను నీ
ధనికుల్? పేదల కంద వేమొ యికఁ? ఆర్తత్రాణ! గౌరీపతీ. 82

శా. 'నామాటల్ వినరంచుఁ, గూర్పరనుచున్ నానార్థముల్' రెచ్చఁగా
గామక్రోధము, లాలుబిడ్డలపయిన్ గష్టమ్ము నిష్ఠూరమై;
వ్యామోహమ్మును బోక, వారికయి త్రోవన్ దప్పు నవ్వాసికిం
కేమార్గమ్మున నీవె లక్ష్యమగుదో? యేనాఁడొ? గౌరీపతీ. 83

మ. నిను ధ్యానించెడు వేళఁ జిత్తమొక చో నిల్వంగఁబో; దిందు నం
దును బర్వెత్తెడుఁ దెన్నుతప్పుతలఁపుల్ త్రోపంగ; న[illegible] దో
పని నేఁ జేయుచునుండ, మానసము నీపై లగ్నమై యుండవ
చ్చును; దుస్సాధ్యమె యైన రెండవది గూర్చున్ మేలు గౌరీపతీ.

మ. ఒకచో బిడ్డను నిద్రపో విడిచి యేయుయ్యాలనో, తల్లి తీ
ఱికగా నింటిపనుల్ పొనర్చుచు నొగిన్, దృష్టిన్ క్షణమ్మేనిఁ ద
ప్పక యుంచున్ దనబిడ్డపై వలసినన్ వైళమ్ము డాయంగ; న
ట్లు కనం జాలుట యెట్లొ నిన్ బనుల పాటల్ గల్గి? గౌరీపతీ. 85

శా. నిన్నున్ స్తోత్రము చేసి సామమునఁ గానీ, మాంసపుంఖండమో
కన్నో బిడ్డనొ యిచ్చి దానముననే కానీ, రణక్షోణికిన్
నిన్నున్ బోరికిఁ జీరి భేదమునఁ గానీ, రాళ్లుపై ఱువ్వియున్
నిన్నున్ రోఁకట మొత్తి దండమునఁ గానీ, కొల్వ; గౌరీపతీ. 86

మ. సకలజ్ఞుండవు నీవు; నీకృపఁ గనన్ సామాద్యుపాయప్రయో
గకమార్గమ్ములన నా కసాధ్యము; భవత్కమ్రాంఘ్రిపద్మమ్ములే
యొకయొద్దన్ నను జేర్పనౌ; శరణము, శంభూ! నాకు దిక్కీవె; వే
రొక రెవ్వారును లేరు, లేరు; శివ! స్థాణూ! యీశ! గౌరీపతీ. 87

మ. మనమం దున్నది విప్పి చెప్పుటకు నమ్మం దగ్గవా రెవ్వరున్
గన రా రాలు సుతుల్ సహోదరులలోఁ గానీ, హితశ్రేణియం
దును గానీ; యెపు డైన నే దయిన నీతోఁ జెప్పఁగా వచ్చుఁ; దృ
ప్తిని బొందం జను; నేరికీ వొకఁడవే దిక్కయ్య; గౌరీపతీ. 88

మ. శివ! శంభూ! శశిశేఖరా! నతి; నతుల్, శ్రీకంఠ! శూలాయుధా!
భవ! భీమేశ్వర! భార్గవా! నతి; నతుల్, భస్మాంగరాగాంచితా!
సవనధ్వంసి! వృషధ్వజా! నతి; నతుల్, సర్వజ్ఞ! పృథ్వీరథా!
పవమానాశనకంకణా! నతి; నతుల్, ఫాలాక్ష. గౌరీపతీ! 89

మ. తనుహృద్భావముల నాశ్రయించి నిను, నాత్మన్ నీకు నర్పించి, వా
రసభక్తిన్ నినుఁ గొల్వ, మర్కటకిశోరన్యాయ మొప్పార నై
నను, మార్జాలకిశోరపద్ధతిని నైనన్ వాని రక్షింపఁగాఁ
గనుచుం; దివ్యవిసంశయాళులకు దుర్గ్రాహ్యంబు; గౌరీపతీ. 90

మ. ఎది చేయంగ నభీష్టమై విడువఁగా నెంతేని వాంఛింతునో
యదియే చేయుపరిస్థితుల్ పొడము. నయ్యా! యేమి ప్రారబ్ధమో?
హృదిఁ దా నొందు తలంపఁగాఁ, దలఁచు వేఱింకొందు నాదైన వ
స్తున్నది సత్యమ్ముగుఁ; జిత్త మద్ది బలహీనం బేమొ? గౌరీపతీ. 91

శా. ఆశాపాశనిబద్ధమానసుఁడ నై, వ్యామోహజంబాలవా
రాశీతుంగతరంగతాడితుఁడ నై, ప్రాణానిల మ్మయ్యయో
లేశ మ్మాఁడక, ముక్కులాడుచును, నార్తిన్ మ్రొక్కుచున్నాఁడ, నీ
యాశాపాశము ద్రెంచి, నన్ దరికిఁ దీయం జూడు; గౌరీపతీ. 92

శా. ప్రాప్త మ్మైనమహాసుఖ మ్మనుభవింపన్ జాలియున్నందుకై
తృప్తిం జెందక, సౌఖ్యసౌధశిఖరాధిష్ఠానవాంఛాఫలా
వాప్తిన్ గోరుచు నెక్కఁబోవఁ దుదిసోపానమ్ము దూరమ్ము కాన్
దప్త మ్మైమది, శాంతి కల్గక, యగున్ దైన్యంబు; గౌరీపతీ. 93

శా. ఏజన్మమ్మును గల్గఁబోనిస్థితికై యీజన్మమున్ ముందు రా
నౌజన్మమ్ములు సార్థక మ్మగుటకున్ యత్నింప మే లంచు నే
నీజన్మమ్మున శిష్టవర్తనుఁడ నై, యేయాశలన్ బోక, యే
యోజన్ జేరుటో చిత్తశుద్ధితొలిమెట్టూహింప? గౌరీపతీ. 94

శా. నీకున్ వాహన మెద్దు, నీదుసతికిన్ సింహ; మ్మలంకారముల్
నీకున్ బాములు, నెమ్మి వాహన మగున్ నీకూర్మిసేనానికిన్;
నీ కాంతామణి సింహవాహన, మటిన్ వెన్కయ్య నాగాస్యుఁ; డ
న్నీకైలాసపుఁగాపురమ్ము తలఁపన్ జిత్రమ్ము; గౌరీపతీ. 95

శా. ఈప్రాపంచికనాటకమ్మునను దా నేపాత్రినో తాల్చి, స్వీ
యప్రజ్ఞన్ బ్రకటించి యాడుచును, లక్ష్య మ్మెప్డు త్వత్పాదసే
వాప్రాబల్యముపైఁ గుదిర్చి, మన నెవ్వాఁడైన వీలౌచు లే
వే ప్రామాణ్యము? లాత్మనిగ్రహము నా కెట్లబ్బు? గౌరీపతీ. 96

శా. అద్వైతమ్మని యంద్రు, నాకది యసాధ్యమ్మౌ గ్రహింపంగ; నా
వద్విశ్వస్థితిమూలకారణుని నిన్ బ్రార్థించి, త్వద్దివ్యపా
దద్వంద్వాంబుజచింతనామృతరసాస్వాదద్విశేషమ్ము కాఁ
గా ద్వైతమ్మె సుసాధ్య; మద్ది పొసఁగంగాఁ దెల్పు; గౌరీపతీ. 97

శా. అజ్ఞానమ్మున నే నెవో యొసఁగు మం చర్థించెదన్ నిన్ను; స
ర్వజ్ఞుం డీవ యెఱుంగు దే దెపుడు కూర్పన్ వచ్చునో నాకు; నా
యజ్ఞానమ్ము సహించి, తావకపదధ్యానైకకర్మండనై
యాజ్ఞల్ నీవి పొనర్చునట్లు వరమిమ్మా, యీశ! గౌరీపతీ. 98

శా. నాలో నున్నగుణాగుణమ్ము లెవి యైనన్ గాని లెక్కింపఁగా,
నాలోపమ్ముల నెంచ, మామకహృదంతర్వృత్తి శోధింపఁగా,
నీలోకమ్మున నాకు శత్రు వన నేనే గాని లే రన్యు లో
హాలాక్షా! యెటు నాకు నేను హితుఁడై వర్తింతు? గౌరీపతీ. 99

శా. తల్లిన్ జీవుల కెల్ల లక్ష్మి వసర వ్యాప్తిన్ సదా [illegible] సంపదల్
సత్కర్మల సర్వ వేళల, నటుల్ [illegible] నే
పరాత్పర సన్నుల దయాంబుధీ, కనుల దివ్యత్వ సంగమ్ము, నీ పయిన్
[illegible] భక్తి, ఘనమున తృప్తింపు మమ్ము నీ సన్నుతి; గౌరీపతీ.
శా. నీ లోకమ్ము సనన్న మహా జగచ్ఛాయల మ్ముల లోన్ నే [illegible]
[illegible] లోన్ నీ ప్రవేళలు [illegible]; దీనిజ మల గన్నని, నేను, నాద సన్నిధి
[illegible] విన్నపంబు; దలంపుల నిత్య సమున భవ్య వైభవ, నానందమా;
[illegible] లో కేశ్వర! [illegible] జన్మములు కాదా యద్ది? గౌరీపతీ. 101
మ. సకల జ్ఞానముల నిష్ఠ గూర్చి, ఘన విశ్వాసమ్మునే యొందు నీ
పరిపూర్ణ [illegible] సత్కర్మలన్, నీదు దృష్టి [illegible]
పర ధర్మమ్ము [illegible] మనసు [illegible]
[illegible] నా కేల, నే మేలు [illegible]; గౌరీపతీ. 102
శా. నీకున్ మ్రొక్కుదుల, రాజశేఖర! హరా! నీకున్ నమస్కారముల్.
నీకున్ వందనము, ఫాలనేత్ర! అనఘా! నీకున్ జగన్నాథ! [illegible]
[illegible], నాగభూషణా! శివా! నీకున్ ప్రణామంబుల్ [illegible]!
నీకున్ గౌరీప్రియ, శంకరా! నతులు, తండ్రీ! గౌరీపతీ. 103
మ. జయము, శంభూ! జయము, త్ర్యంబక, మహేశ! జయము, జ్యోతిర్లింగ, [illegible]
జయము, భవా! జయము, వామదేవ! జయము, కైలాస వాసా! పశుపతే! హరా!
జయము, రుద్రా! జయము, భూతనాథా! జయము, పంచాస్యా! [illegible]
జయము, ఉగ్రా! జయము, వ్యోమకేశ! జయము, సర్వేశా! గౌరీపతీ. 104
మ. హర! ఈశాన! నతుల్; నతుల్, త్రిపుర [illegible]! నతుల్, [illegible]!
పుర సంహార! నతుల్; నతుల్, పవన [illegible]! నతుల్, [illegible]!
గిరిశా! [illegible]! నతుల్, నతుల్, భవ! శితి కంఠా! నతుల్, శంకరా!
స్మరవిద్వేషి! నతుల్; నతుల్, శివ! నతుల్, సర్వజ్ఞ! గౌరీపతీ! 105
శా. [illegible] పులలోన [illegible] నే [illegible]
నానా జాతులు; పుష్ప సంతతుల నానా వర్ణముల్; వాసనల్
నానా రీతులు. [illegible] గుణముల్ నానావిధుల్ గల్గు; [illegible]
నా [illegible] లభ్యమౌ [illegible] నీదు [illegible]; గౌరీపతీ. 106.
మ. [illegible] నీదు [illegible], నా [illegible]
[illegible] లభ్యమైన [illegible], నీ సన్నిధా
[illegible] నీకు [illegible]; [illegible]
[illegible]; [illegible] ధన్యు [illegible]; గౌరీపతీ. 107

శ్రీ [illegible] ఏయింతు శివరాత్రిన్ [illegible]
ప్రారంభించి [illegible]
[illegible]
[illegible]

సమాప్తము.

అచ్చుప్రతినుండి నకలు వ్రాసినది — ది 12-3-1 [illegible]

గుంటూరు జిల్లా [illegible]